Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 20-1-43 ★ No. 258

అన్నిరంగాలలో మిత్రమండలిదే పైచెయ్యి

కలకత్తాపై మరొకదాడి

నష్టం అత్యల్పం

ఒక శత్రువిమాన నష్టం

న్యూఢిల్లీ, జనవరి 20:—

నిన్న 19 వ తేదీ రాత్రి కొద్దిసంఖ్య శత్రువిమానాలు కలకత్తా ప్రాంతంమీదికి వచ్చి దాడి గావించెనని ఇండియా సమష్టి యుద్ధ కార్యాలయ ప్రకటన తెలుపుచున్నది. శత్రువిమానాలు అనేక బాంబులు పడవేసెను. రెండుమంటలు రెలరేగెను. అవి త్వరలో ఆర్పివేయబడెను.

మన పోరాటవిమానాలు శత్రువిమానాలను ఎదుర్కొనెను. ప్రాణనష్టం కలిగినట్లు యింతవరకు ఎట్టివార్త తెలియలేదు. ఆస్తి నష్టం అత్యల్పం అని ఈ ప్రకటనలో తెలుపబడినది.

ఒక శత్రువిమానం చెడగొట్టబడెను

తూర్పుఇండియాలో సమష్టి ప్రధాన కార్యాలయమునకు తెలిసిన సమాచారముబట్టి బెంగాలు పౌరరక్షణ ప్రధాన కార్యాలయము యీ క్రింది ప్రకటన గావించెను.

జనవరి 19 వ తేదీ రాత్రి 9 గంటలు 10 గంటల మధ్య కొద్దిసంఖ్య శత్రు బాంబర్లు కలకత్తా ప్రాంతముపై దెబ్బ తీసెను. ఆర్. ఏ. యఫ్. పోరాట విమానాలు శత్రు విమానాలను ఎదుర్కొని ఆ విమానాలు బాంబులను గురిలేకుండా పడవేసి పారిపోవునట్లు చేసెను. కనీసము ఒక శత్రు విమానమైనా తీవ్రముగా చెడియుండును. కాని పూర్తి వివరాలు యింకా తెలియలేదు. ఆస్తినష్టం అత్యల్పం. ఒకటి లేక రెండు చిన్నమంటలు లేచెను. అవి త్వరలో ఆర్పివేయబడెను. ప్రాణనష్టం జరిగినట్లు యింతవరకు ఎట్టి సమాచారము రాలేదు. (ఆ. ప్రె.)

కాగితంకోటా తగ్గింపు

దేశభాషా పత్రికల కార్యసంఘం నిరసన

బొంబాయి, జనవరి 19:—

నేడు మధ్యాహ్నము బొంబాయిలో జన్మభూమిపత్రికా సంపాదకుడు అమృతలాల్ పి. సేఠుగారి అధ్యక్షత్రింద భారతదేశభాషల వార్తాపత్రికల సంఘము కార్యనిర్వాహకవర్గమువారి అవసరసభ జరిగినది. ఈసభలో యీరీతిగా రెండు తీర్మానములు చేయబడెను.

1. 1943లో వార్తాపత్రికలకు కావలసిన కాగితముల సప్లయిలో అత్యధిక భాగమును తగ్గించెదమని యిండియా దొరతనము వారుచేసిన ప్రకటన యీ సభవారికి అత్యధికమైన ఆశ్చర్యమును, దిగులునుకూడ కలిగించినది. దొరతనమువారిటులు చేసినయెడల భారతపత్రికలకు ముఖ్యముగా చిన్నపత్రికలకు లేశమైనను కాగితాల సప్లయి సమకూరదు. ఈ పత్రికలకు కావలసిన కాగితములను యిండియాలో తయారు చేయించుటకును విదేశములనుండి తెప్పించుటకును దొరతనమునకు మిక్కిలి అధికమైన అవకాశములున్నవి. భారతపత్రికల సంపాదకుల సంఘమువారితో దీనినిగురించి యిండియాదొరతనమువారు సాకల్యముగా చర్చింపవలెననియు అంతవరకును కాగితముల సప్లయిని తగ్గించగూడదనియు ఈ సంఘంవారు కోరుచున్నారు.

2. ఈ కాగితముల వాడుకను తగ్గించుటకు దొరతనమువారు చేయుగల యేర్పాటులు చాల హెచ్చుగానే వున్నవి. ఈ విషయములో యీ సంఘమువారు దొరతనమునకు సర్వవిధములా సహాయము చేసెదరు. దేశములో పత్రికలన్నియును ప్రజలకు శక్తి వంచనలేకుండా యెల్లప్పుడును సేవచేయుచుండగలుగుటకు దొరతనమువారన్ని పత్రికలకును కావలసిన కాగితములను సమకూర్చుచుండవలెను.

నిర్బంధమునందున్న నాయకులను చూచెదరా?

మేము ప్రభుత్వం ఆహ్వానంపై వచ్చినాము!

ఢిల్లి పత్రికాప్రతినిధుల ప్రశ్నలకు టర్కీ రాయబారవర్గ నాయకుని ప్రత్యుత్తరం

ఢిల్లీ, జనవరి 19:— టర్కీనుంచి ఇండియాకు వచ్చిన టర్కీ పత్రికాప్రతినిధి రాయబారవర్గమును సన్మానించుటకై ఢిల్లీలో నేడు అచటి పత్రికా సంపాదకమండలి అల్పాహారవిందొసంగెను.

ప్రతినిధివర్గ నాయకుడగు యం. ఆల్పేగారిని కొన్నిప్రశ్నలు అడుగగా వారు అన్ని ప్రశ్నలకు వెంట వెంటనే సమాధాన మొసంగిరిగాని అవి సూటి ప్రత్యుత్తరములుగ లేకుండెను.

ఈప్రశ్నోత్తరములను జరుపుటకు ఆరాయబారవర్గముతోవచ్చిన ఎం. బెల్గిగారు ద్విభాషిగానుండి టర్కీ భాషలోనుండి ఇంగ్లీషులోనికి ఇంగ్లీషులోనుండి టర్కీ భాషలోనికి తర్జుమాచేసిరి.

రాకకు కారణమేమి?

భారతీయపత్రికా విలేఖరి యొకరు యీ క్రిందిరీతిగా ఒకప్రశ్న అడిగిరి:—

ప్రశ్న:—టర్కీనుంచి ఇండియాకు ఈ టర్కీపత్రికా ప్రతినిధివర్గము ఇప్పుడువచ్చుటకు కారణమేమిటి? భారతదేశము యెడల టర్కీకి ఇంతవరకు లేని యీ నూతనాదరాభిమానాసక్తి కలుగుటకు హేతువేమిటి?

జవాబు:—టర్కీకి భారతదేశము రాయడల అభిమానాదరములు చిరకాలమునుంచియు కలవు. ఇప్పుడు క్రొత్తగా కలిగినదికాదిది.

భారత సౌఖ్యానందములనే కోరుచున్నాము

ప్రశ్న:—భారతదేశముయొక్క యుద్ధసన్నాహము విషయమై తెలిసికొనవలెననే ఆసక్తి మీకు ఎక్కువగానున్నదా? లేక భారతదేశము శాంతి అభ్యుదయము విషయములో తెలిసికొనవలెననే ఆసక్తి మీకు ఎక్కువగానున్నదా?

జవాబు:—భారతదేశముయొక్క సౌఖ్యానందమే మేము కోరుచున్నాము. ఈ శాంతిసౌఖ్యములు భారతదేశమునకు ఏవిధముగా లభించగలవనే విషయమును భారతీయులే నిర్ణయించుకొనవలెను.

ప్రశ్న:—మీ టర్కీపత్రికలకు వార్తలు ఎవరిద్వారా ఎట్లు లభించుచుండును?

జవాబు:—మాకు వార్తలు ప్రపంచములోని అన్నిరాజ్యాలనుండి వచ్చుచుండును. ఇండియానుండి వచ్చుచున్నవి. బ్రిటిషు వార్తలు వచ్చుచున్నవి. అక్షరాజ్యాలనుండి కూడ వచ్చుచున్నవి.

కారాగారములందలి నాయకులను సందర్శించెదరా!

ప్రశ్న:—ఇండియాలో మీరు పర్యటనం చేయుకాలమందు మౌలానా ఆజాద్ గారిని గాని పండిత నెహ్రూగారినిగాని, చూడదలంచియున్నారా? వారిప్పుడు మిమ్మలను కలిసికొని మాట్లాడుటకు స్వతంత్రులుగా లేరు. మీ రింకెవరినైనా వ్యక్తులను కలిసికొని మాట్లాడవలెననే కోరిక తెలియబరచియున్నారా?

జవాబు:—భారతదేశవ్యవహార సమస్యలను అర్థముచేసికొనుటకై మేము చూడగోరినవన్నీ చూస్తాము. మేము అడుగదలచిన విషయము లన్ని అడుగవచ్చును. మమ్మల నిచటకు ఆహ్వానించినవారు అట్టి అవకాశములను ఇస్తామన్నారు. మేముకూడా భారతదేశ విషయములను అర్థముచేసికొనుటకు చేయదగిన కృషిచేస్తాము. మేము ఇప్పుడే యీదేశానికివచ్చాము. మేమువచ్చి రెండురోజులే అయినది. మా రాయబారవర్గములో మాలో మేమే ఇంకా సరిగ్గా సంప్రతించుకోలేదు. (నవ్వు)

ప్రశ్న:—మీరు కాంగ్రెసు నాయకులను చూడవలెనని మీకోరికను తెలియబరచినారా?

జవాబు:—నాయకప్రముఖులైనటువంటివారు మన యిష్టమైనప్పుడు చూచుటకుపిలైన విగ్రహములవంటి వారుకారు. వారిని మేము చూడగోరినను, మమ్మలను వారు చూచుటకిష్టపడవలెను. టర్కీ మిత్రులైన బ్రిటిషువారిచే మేము ఇచటకు ఆహ్వానింపబడితిమి. మేము యెవరెవరితో మాట్లాడవలెనో మాయిష్టానుసారం మేము కోరవచ్చును. కాని మేము అట్టి అవకాశములకొరకై అధికారుల అనుమతిని కోరుటకు ముందుగా మాలో మేము బాగా సంప్రతించుకొని ఆలోచించి అడుగవలెను. ఇటువంటి వ్యవహారాలలో యుక్తియుక్తంగా పోతూఉండాలి.

ఇండియను టర్కీ ప్రతినిధులు

ప్రశ్న:—టర్కీనుంచి వచ్చిన పత్రికాప్రతినిధులు ఇండియాలోనే ఉండి టర్కీ పత్రికలకు సరియైన వార్తలను స్వయంగా పంపించుచుండవచ్చును. అదేవిధంగా భారతదేశ పత్రికా విలేఖరులు కొందరు టర్కీలో ఉండవచ్చును. ఇట్టి యేర్పాట్లు జరుగుటకు గల సాధ్యాసాధ్యమును గూర్చి మీరు ఆలోచించినారా?

జవాబు:— టర్కీలోని పత్రికాప్రతినిధిసంఘమునకు ప్రెసిడెంటునైన నేను ఆ విషయమై ఇదివరకేఆలోచించియున్నాను. భారతీయ పత్రికాప్రతినిధులు కొందరు టర్కీలోఉండడం, టర్కీలోని పత్రికాప్రతినిధులు కొందరు ఇండియాలో ఉండడం చాలాబాగాఉంటుంది. భారతీయపత్రికాప్రతినిధులు కొందరు టర్కీకి రావలసినదని నేను ఆహ్వానించుచున్నాను.

ప్రశ్న:— ఇండియానుంచి టర్కీకి ప్రయాణం చేయుటకు అనుమతిపత్రములను మీరు సంపాదించి యివ్వగలరా?

జవాబు:—మీకు ఆ విషయంలో ఆటంకము లున్నట్లయితే మా విమానంలో రండి తీసికొనివెళ్తాము. (నవ్వు)

భారతదేశవిషయములగూర్చి టర్కీప్రజల ఆసక్తి

ఇప్పుడు ఇండియాకువచ్చిన యీ టర్కీ పత్రికా ప్రతినిధులద్వారా భారతదేశ వ్యవహారవిషయములను తెలిసికొనవలెననే కుతూహలంతో టర్కీలోని పత్రికాపాఠకులు వేచియున్నారు.

ఇండియానుంచి భారతీయ పత్రికాప్రతినిధులుకూడా టర్కీకివచ్చి నూత్న రూపమును దాల్చియున్న టర్కీ దేశవిషయమును ప్రత్యక్షప్రమాణంగా ఇండియాలోని పత్రికా పాఠక జనులకు తెలియజేయవలెననికోరుచున్నాము. టర్కీనుంచి మున్ముందుకను మరికొన్ని రాయబారవర్గములు ఇండియాకు రాగలవు.

అధికారవర్గపు విందు

ఇండియా ప్రభుత్వపు వార్తా ప్రచురణ శాఖా రేడియోశాఖాధికారులు ఈ టర్కీ సత్రికా ప్రతినిధివర్గమునకు గౌరవార్థంగా విందొసంగిరి. 150 మంది అతిథులు విందుకు విచ్చేసిరి. టర్కీ కౌండా విందు జరిగినశాలలో కట్టబడెను. బ్యాండుమేళం టర్కీ జాతీయగీతమును బ్రిటిషు జాతీయగీతమును వాయించెను.

బ్రిటిషు నేవ నార్వేలో దిగునా?

లండను, జనవరి 19:—

నిన్న స్వీడనుకు దండయాత్ర భయము గూర్చి ప్రధాని ఒక హెచ్చరిక గావించియుండిరి.

రషియా ఉత్తరఅగ్రమగు మూర్మాన్స్కు నుండి రషియనుల ధాటి ప్రారంభము కావచ్చును. అదే సమయమున నార్వేలో బ్రిటిషు సేన దిగవచ్చును. అప్పుడు నార్వేకును రషియా ఉత్తర అగ్రమునకును మధ్యనున్న స్వీడనుదేశమును జర్మనీ ఆక్రమింపవచ్చును. స్వీడను భయమునకు ఇదేకారణమై యుండును.

నార్వేపై మిత్రమండలి దండయాత్ర

స్టాక్‌హోం, జనవరి 20:—

నార్వేపై మిత్రమండలివారు దండయాత్ర చేయు నవకాశము కలదని ప్రచారముచేసి, దండయాత్రను ప్రజలను సిద్ధముచేయవలెనని నార్వే పత్రికలకు ఉత్తరువు గావింపబడినట్లు స్వీడిష్ నార్వీజియన్ ప్రెస్ బూరో తెలుపుచున్నది.

చిలీ - అక్షరాజ్యాలు

సంబంధాల తెగతెంపులు

న్యూయార్కు, జనవరి 20:—

అక్షరాజ్యాలతో సంబంధములను త్రెంచుకొనేందుకు చిలీ సెనేటు యీవారం అంగీకరించిందని సాంటియోగోనుండి వార్త తెలిసెను.

కామన్సుసభలో ఆట్లీ యుద్ధసమీక్ష

ఉత్తర ఆఫ్రికా రాజకీయాలు: బ్రిటను అమెరికాలకు భేదాలు లేవు

లండను, జనవరి 19:—

నేటిదినం కామన్సుసభలో డిప్యూటి ప్రధానమంత్రి మేజరు ఆట్లీగారు వివిధయుద్ధరంగములందలి పరిస్థితులను వివరించుచు అన్ని రంగాలలోను మిత్రమండలి వారిదే పైచేయిగ నున్నదని తెలుపుచు ఇట్లు చెప్పిరి:—

1942 సంవత్సరంలో కలిగిన విజయములకు మనము సంతృప్తి జెందవచ్చును. గత రెండు మాసములలో ఉత్తర ఆఫ్రికాయందు హస్తగతముగాను, తలవనితలంపుగాను మనము సైన్యములను దింపితిమి. 1943 సంవత్సరంలో విజయము కలుగునని ఆశించుట సహేతుకమే యగును.

రష్యా విజయ పరంపరలు

ప్రతిచోట యిప్పుడు పైచేయి మిత్రమండలివారిదే యైయున్నది. యుద్ధస్థితిని సింహావలోకనము చేయునప్పుడు రష్యా సేనల విజయయాత్రకు మనము ప్రధాన స్థానమొసంగవలసియున్నది. నవంబరు 11 తేదీన చర్చిలు ప్రసంగించినప్పుడు జర్మనులు ముందుకు చొచ్చుకొనిపోవుచు స్టాలిన్‌గ్రాదుకు ఉపద్రవము కలిగించుచునేయుండిరి. 9 రోజుల యనంతరము రష్యావారు విజృంభించి, అప్పటినుండియు నిప్పటివరకు జర్మనులను వెనుకకు పారదోలుచునే యున్నారు. స్టాలిన్‌గ్రాదులో ఒంటరిగా చిక్కిపోయిన తమ ఆరవసేనను తప్పించుటకు జర్మనులు గావించిన ప్రయత్నములు భగ్నమైనవి. ఆసేనలో నెవ్వరు మిగులునట్లు కనబడదు. ఇది యిట్లుండ రాస్టాఫ్ పైపుగా రష్యావారు ముందుకు వెళ్లుచు కాకసస యందలి జర్మను సేనకు డిపార్శ్వమును చుట్టివేయుచున్నారు. లెనిన్‌గ్రాడ్, వెలికీలూకీ, వరోనెజ్ ప్రాంతములలో రష్యావారికి గొప్ప విజయములు కలిగినవి. ఈ విజయములు చరిత్రాత్మకమై వెలయగలవు.

ఉత్తర ఆఫ్రికా

ఉత్తర ఆఫ్రికాలో రోమెల్ సేనాని మరల వెనుకకు వెళ్ల నారంభించియున్నాడు. మన సేనల దివరకే మిసూర్తా చేరియున్నవి. ఉత్తర ఆఫ్రికాయందలి శత్రుసైన్యములను సర్వనాశము గావించుట మన ఆశయము. శత్రువు వెనుకటకు ప్రదేశమేలేకుండ నుండుసమయము వచ్చును. అమెరికావారు, బ్రిటిషువారు, ఫ్రెంచివారు పరస్పరసహాయము గావించుకొనుచున్నారు.

అమెరికావారికి బ్రిటిషువారికి విభేదములు

ఉ. ఆఫ్రికాలో బ్రిటిషువారికి అమెరికావారికి కొన్ని విభేదములుదయించినవి. ఫ్రెంచివారి వ్యవహారములు యీరువురికి ఒకే విధముగా నగపడకుండుట సహజమే. కాని ఈ విభేదములను గొప్పచేయరాదు. పెటెయిను ప్రభుత్వముతో అమెరికావారు సంబంధముంచుకొనుటవల్ల కలుగు లాభములను బ్రిటిషువారు పూర్తిగా గ్రహించిరి. ఉత్తర ఆఫ్రికాలో యుద్ధముజరిగిన సమయమున యిరువల్ల లాభము కూడా కలిగెను. ఉత్తర ఆఫ్రికాలో బ్రిటిషు సేనలకును అమెరికను సేనలకును సంపూర్ణ మగు సఖ్యభావము కలదు. అక్షరాజ్యములకు వ్యతిరేకముగా ఫ్రెంచివారి నందరిని ఏకముచేసి, తద్వారా ఫ్రాంసుకు మరల స్వాతంత్ర్యము కలుగజేయుట బ్రిటను, అమెరికాల ఏకైకాశయమై యున్నది. ఇందుకు తోడ్పడుటకుగాను మాక్‌మిలను ఉత్తర ఆఫ్రికా యందలి మిత్రమండలి కార్యాలయములో మంత్రిగా నియమింపబడెను. ఫ్రెంచివారేక మనుటకు ఫ్రాంసు స్వాతంత్ర్యము బడయుటకు ఆటంకములు కలుగనివ్వరాదు.

(3 పేజి చూడుడు)

ఆర్డినెన్సుల కాలపరిమితి

6 నెలలకు పైగా అమలులో ఉండరాదు

శాసనసభల అనుమతి అటుపిమ్మట కావాలి

ఢిల్లీ, జనవరి 19 —

రావోవు ఢిల్లీ అసెంబ్లీసభలో కే సి. నియోగిగారు రాజప్రతినిధి ఆర్డినెన్సుల నియమై ఆక్షేపించుచు ప్రశ్నించ దలంచుచున్నారు.

గవర్నరు జనరలు ఏదైనా ఆర్డినెన్సును జారీచేసినయెడల అది 6 మాసాలవరకే అమలులో నుండవలెను. అది ఇంకను మరికొంతకాలం అమలులో నుండవలె నని వైస్రాయి కోరినట్లయితే ఢిల్లీ శాసనసభయొక్క అనుమతినిపొందవలెను, లేదా పునరుద్ధరింపవలెను ఇండియా రాజ్యాంగచట్టములో యీ నిబంధన కలదు. ఈ నిబంధనను సవరించుచు ఒక సవరణ చట్టము 1940 సం॥ జూను మాసంలో పార్లమెంటువారిచేశాసింపబడెను.

అమెరీ వాగ్దానం

ఆ సవరణ చట్టమును ప్రతిపాదించిన సందర్భములో ఇండియాకార్యదర్శియగు అమెరీగారు యీక్రిందిరీతిగా వాగ్దానము చేసియుండిరి:—

"ఇండియా చట్టములోని 72 సెక్షను ప్రకారము గవర్నరుజనరలు జారీచేసిన ఆర్డినెన్సుయొక్క కాలపరిమితి 6 మాసాలు మాత్రమే. సైన్యములలో చేరవలసిన వారిని నిర్బంధించుచు, వైస్రాయి ఆర్డినెన్సు జారీచేసినయెడల అట్టి ఆర్డినెన్సు 6 మాసాలవరకుమాత్రమే అమలులో నుండేయెడల అట్టిఏర్పాటు చాలా అవకతవకగా అసందర్భముగా నుండగలదు. ఈ సబ్‌సెక్షను 3 లోని 1 వ క్లాజు ప్రకారముగా ఇండియాలోని యూరోపియను పౌరులను లేదా భారతీయపౌరులను సైనికసేవకు నిర్బంధించుటకై సంబంధించిన ఆర్డినెన్సులను వైస్రాయి ఉపయుక్తమని తోచినంతకాలము అనగా 6 మాసాలకు మించిన పిమ్మటకూడ అమలుపరచుటకు అధికారము కలిగియుండును.

సైనికక్రమశిక్షణలకు సంబంధించిన వ్యవహారాలలో మాత్రమే గవర్నరుజనరలు తన ఆర్డినెన్సులను కాలపరిమితిలేకుండా అమలుపరచవచ్చును. కాని సకలవిధములైన ఆర్డినెన్సులను గవర్నరు జనరలు అరీతిగా అమలుపరచుటకు సాధ్యమగునా? ఇది ఆలోచించవలసిన విషయం. ఇతర ఆర్డినెన్సులను ఆరుమాసాల గడువుకాగానే ఢిల్లీ శాసనసభలకు నివేదించవలెను.

ఢిల్లీ శాసనసభలు మూడువారాలలో సమావేశం కానున్నది. ఇంతలోనే గవర్నరుజనరలొక క్రొత్త ఆర్డినెన్సును గతవారంలో జారీచేసి యుండెను.

సానానంద ఆక్రమణ

జపానునౌకానష్టాలు

న్యూయార్కు, జనవరి 19:—

న్యూగినీలో మిత్రసేనలు సోమవారంనాడు న్యూగినీలో సానానందాపాయింటును ఆక్రమించినట్లు ఆస్ట్రేలియాలో మిత్రసేనల ప్రధాన కార్యాలయమునుండి వార్త తెలుపబడెను.

అనేక జపానీయులు చంపబడిరనియు, 27 మంది ఖైదీలుగా చిక్కిరనియు సానానందాచుట్టూ శత్రుశేషమును హతమార్చేపని సాగుచున్నదనియు బుధవారంనాటి ప్రకటన తెలుపుచున్నది.

మిత్రసేనలు జిరూవా చేరెను

మిత్రసేనలు నిన్నటిరోజున సానానందా పాయింటును గ్రామమును కిల్లర్టన్ అగ్రము వైపాయింటులను పట్టుకొన్న తరవాత మిత్రసేనల కొన్ని ముందర దళాలు జిరూవాను చేరినవి. జపానీయులు సాపుటా సానానందా బాటకు జిరూవా తెరెకెనాలకు మధ్యగా 500 గజముల విస్తీర్ణముగల ఒక ప్రదేశమున చిక్కుకొని యున్నారు. సానానందా సపుటాబాటకులో భాగముగ ప్రదేశమున రెండు చోట్లలో కూడా జపానీయులున్నారు. ఈ శత్రుశేషములను ఓడించుటకు మిత్రసేనలు యింకా తీవ్రయుద్ధం చేయవలసియుండును. జపానీయులకు బహుశా ఆహారము తక్కువగానున్నను వారికి ఆయుధసామగ్రి మందుగుండు విశేషముగా నున్నదని ఎంచబడుచున్నది.

జపానునావల ముంపు

వాషింగ్టన్, జనవరి 19:—

ఒక నౌకాశాఖ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

దూరప్రాచ్యమునను, పైరుతి పసిఫికులోను అమెరికనుజలాంతర్గాములు యీక్రింది మరికొన్ని జపానీయ నావలను నష్టపరచెను.

ఒక డిస్ట్రాయరు ఒక పెద్దసామగ్రి నావ ఒక మధ్య పైజు రవా నౌనావ ఒక మధ్య పైజు సామగ్రినావ ఒక చిన్న పహారానావ ముంచబడెను. ఒక పెద్ద టాంకరు, ఒక చిన్న సామగ్రి నావ చెడిపోయెను. ఈ ముంపుల వార్తలు ఇంతకు పూర్వము ప్రకటనలలో తెలుపబడలేదు. జలాంతర్గాములు నష్టపరచిన శత్రు నావల సంఖ్య వీటితో 117 వరకు హెచ్చెను.

ఒక చిన్న మిత్రదేశాల నావ ఆస్ట్రేలియా సముద్రమున టార్పిడోవల్ల ముంచబడెను.

బార్‌మినార్ పాలిషు మిక్కిలిప్రశస్తమైనది

FRENCH POLISH
FOR POLISHING FURNITURE
MADE FROM DENATURED SPIRIT
SIMPLEX
CHARMINAR BRAND
REGD. MANUFACTURED BY E. P. CO
TRADE MARK
SIMPLEX D.

నైజాము డొమినియనులకు సోల్ యేజంట్లు
నేషనల్ ట్రేడింగ్ యేజన్సీస్, 61, జేమ్సుస్ట్రీట్, సికింద్రాబాద్.

సన్‌లైట్ కెమిస్టు చెప్పుచున్నాడు . . .

"గుడ్డలనుండు మురికిని తనంతటతానే పొగొట్టగల నురుగుతో స్వయముగా శుభ్రముచేయు నురుగు అని పేరు. అది ఎట్లుపని చేయుచున్నది? సన్‌లైట్ నురుగులో "ప్రాణశక్తి" యున్నది. "ప్రాణశక్తి" మురికిని అంటుకొనును. అందుచే మురికిగల బట్టలను సన్‌లైట్ నురుగుతో అదిమి నీటిలో నురుగును కడిగినయెడల యీ "ప్రాణశక్తి" గలసబ్బు నురుగుకోసే మురికినికూడ పోగొట్టుచున్నది."

సన్‌లైట్ సోప్
స్వయముగా పనిచేయు నురుగగలది
SUNLIGHT SOAP

S. 62-39 TL

లివర్ బ్రదర్సువే తయారు చేయబడినది

కావలెను

చిన్నస్వామి, ఎవరెట్, (ఇన్‌సీన్, బర్మా) నివాసుడు. బాక్సు నెం. 61, ఆంధ్రపత్రిక, మద్రాసునకు వ్రాయుము.

టెండరు నోటీసులు

ఆంధ్రా యూనివర్సిటీ

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1944 వ సంవత్సరపు పరీక్షలకు తెనాలి, ఉరుమూ, ఒరియా భాషలలో యస్. యస్. ఎల్. సి. టెక్స్టులను మదరాసు రాజధానిలోను, స్వదేశసంస్థానముల లోను ఆమ్ముటకు సోల్ ఏజన్సీకి నీలువేసిన టెండర్లు ది 8-2-1943 సోమవారం మధ్యాహ్నము 12 గంటలవరకును, గుంటూరు, ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రారు వారిచే తీసికొనబడును. పూర్తివివరములు రిజిస్ట్రారు వారివద్ద నుంచి బడయగలరు.

గుంటూరు, 15-1-1943.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1943-44 సం॥ నకు, గుణదల క్వారీనుంచి రైలీస్ కాలవ, డిపోకు, ఇబ్రహీం పట్నం క్వారీనుంచి తుమ్మలపాలెం, డిపోకు, కంకర సప్లయి చేయుటకుగాను, నీలువేసిన టెండర్లు భీలకలపూడిలోని జిల్లా బోర్డు ఇంజనీయరుగారి ఆఫీసులో ది 1-2-1943 తేదీన సాయంత్రము 4 గంటల వరకు తీసుకొనబడును. టెండరు ఫారములు, షరతులు యేదినమున నైనను జిల్లా బోర్డు ఇంజనీయరుగారి ఆఫీసు పనిచేయు కాలమందు ఖరీదు చెల్లించిన మీదట పొందవచ్చును

కృష్ణాజిల్లాబోర్డు ఇంజనీయరు.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1943-44 సం॥ నకు తెనాలి మునిసిపాల్టీలో కూరగాయల మార్కెట్టు వగైరాలలో సుంకము వసూలు చేయు హక్కును, రబ్బిషు యొక్క వేలమును 5-2-43 వ తేదీన వుదయము 8 గంటలకు తెనాలి మునిసిపల్ ఆఫీసులో కమీషనరు గారివల్ల బహిరంగపు వేలము వేయబడును.

1943-44 సంనకు కిరసిను అయిలు, స్టేషనరీ, ఎద్దులు, దున్నలు సప్లయి చేయుటకు, అచ్చుపని, లాంతర్లు బాగుచేయుటకు సీలు టెండర్లు కమీషనరుగారిచే 5-2-43 వ తేదీ సాయంకాలము 4 గంటలవరకు తెనాలి మునిసిపల్ ఆఫీసులో పాళలు చేకొనబడును.

కావలసిన వివరములకు 17-1-43 తేదీ గల గుంటూరు డిస్ట్రిక్టు గజెట్టునకు సప్లిమెంటుగా ప్రచురణ చేయబడిన తెనాలి మునిసిపాలిటీ నోటిఫికేషను చూచేది.

తెనాలి, 19-1-43. } పి. కోటిలింగం, కమీషనరు.

ఉచితం
రంగులను వాడకండి

కలాటెల్. ఇది ఒక సన్యాసిచే వేదశాస్త్రానుగుణ్యంగా పరిశోధింపబడిన ఒక అపూర్వమైన ప్రసాదం. స్నానానంతరం మామూలుగా కొబ్బరినూనె రాచినట్లుగానే తలకు రాయకొనవచ్చును. దీనితో మీ తల వెంట్రుకలు మామూలుగా నల్లపడును. మళ్లీ తెల్ల వెంట్రుకలు రావు. మెదడుకు, కండ్లకు ప్రశస్తమయిన టానిక్కు. వెల సీసా 1-కి రూ. 1-15-0 మాత్రమే. పోస్టేజి అదనము.

ఉచితం: ఈసీసాను కొనువారు ఒక ఫాన్సీ న్యూట్ రిస్టువాచ్, ఒకతులం న్యూగోల్డు ఉచితంగా పొందగలరు. గీటురాతిపై అసలు బంగారంవలెనే గీయుము. అసలు బంగారంలాగే కరుగును. 3 సీసాలు రు 5. 3 సీసాలు కొనువారు 3 న్యూట్ రిస్టువాచీలు, 3 తులాల న్యూగోల్డు ఉచితంగా పొందగలరు.

KAILASHPATI AUSHADHALAYA, P B 232, (A. Pt. M.) LAHORE.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి

కుష్టు - సుఖ - చర్మ - బొల్లి

ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి, వేనకవేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.

వివరములకు —
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

సవామేహం, మేహ పొడలకు

పాలసుగంధిలేహ్యం

సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటిని ఖండించుటలో వజ్రాయుధం. 20 తు॥ డిబ్బి రు 1-8-0. వి. పి. రు 0-7-0.

పి శి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ పుష్య శు॥ పూర్ణిమ 1943 సం॥ జనవరి 21 గురువారం

శు॥ పూ ప 4-28 పున ఉ 8-22 వర్జ్యం సా 5-13 మొ 6-59 కు.

బు॥ ప్రథమ జనవరి 22 శుక్రవారం

శు॥ కృ-ప్ర సా 6-34 పుష్య ప 10-56 వర్జ్యం రా 12-54 మొ 2-38 కు.

ఆంధ్రపత్రిక

1943-వ సం॥ జనవరి 20 తేది బుధవారము

అఖిలభారతము—సంస్థాన సమస్యలు

ఇండియా కార్యదర్శి ఎమెరీగారి మధ్య లండనులో నవనగర్ సంస్థానాధీశుని గౌరవార్థం జరిగిన సభలో ప్రసంగిస్తూ, భారత సంస్థానాధీశ్వరులు వస్తుప్రదర్శనశాలలోని విగ్రహాలవంటివారు కారనీ, తమ తమ సంస్థానాలలోని ప్రజలయొక్క మనఃప్రవృత్తులకూ, కోరికలకూ, అనుగుణ్యమైన పద్ధతుల ననుసరించి ప్రజలను పాలించటమే వారి ప్రధాన కర్తవ్యమని ధర్మోపదేశం చేశారు. 'సంస్థాన ప్రజల మనః ప్రవృత్తులు, కోరికలు' అని ప్రత్యేకించి చెప్పడంలో ఎమెరీగారు బ్రిటిషు ఇండియాలోని ప్రజలకున్నూ, సంస్థాన ప్రజలకున్నూ ఆశయాదర్శాలలో ముఖ్యమైన భేదమేదో వున్నట్టు ధ్వనింపజేశారు. చిన్నచిన్న స్థానిక సమస్యల విషయంలో తప్ప, జాతి కంతటికీ సంబంధించిన ప్రధాన జాతీయ వాంఛలు ఉభయులకూ సమానమే ననీ, కృత్రిమమైన అడ్డుగోడలేవీన్నీ సంస్థానప్రజలను అశేష భారతజాతినుంచి వేరుచేయజాలవనీ ఎమెరీగారి ప్రసంగాన్ని విమర్శిస్తూ వెనుక మా అభిప్రాయం ప్రస్తుటంగా తెలిపేవున్నాం. అంతేగాక, జామ్‌సాహేబుగారి 'జోహుకుం' అభిప్రాయాలతో సంస్థానాధిపతులు చాలామంది ఏకీభవించరని కూడా అప్పుడే అన్నాం. జాతీయాశయాన్ని నిరాకరించేందుకై ముస్లిం లీగునువలెనే, సంస్థానాధిపతులను కూడా ఒక పాచికగా ఉపయోగించుకోదలచిన ఎమెరీ ప్రభృతులకు తిరువాంకూరు దివాను సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారు మొన్న మదరాస్టులో చేసిన వుపన్యాసం కొంత ఆశాభంగాన్ని కలిగించి తీరుతుంది. భారతజాత్యైక్యత అవసరమని నిరూపిస్తూ సచివోత్తమ రామస్వామి అయ్యరుగారు ఇలా అన్నారు: "భవిష్యద్భారత రాజ్యాంగంలో స్వదేశసంస్థానాలు తమ ఆంతరంగిక పరిపాలనా వ్యవహారాల్లో స్వాతంత్ర్యాన్ని వాంఛించినప్పటికీ, దేశానికి యావత్తూ సంబంధించిన జాతీయ సమస్యల విషయంలో అశేషభారతవర్షంతో కలిసిరానియెడల అలాంటి సంస్థానాలువుండటానికి అర్హమైనవి కావు. బ్రిటిషు ఇండియాలోని రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆశించే స్వాతంత్ర్య మేమాత్రమో సంస్థానాలు కోరే స్వాతంత్ర్యం కూడా అంతమాత్రమే. పారిశ్రామిక, వ్యవసాయాభివృద్ధి మొదలైన స్థానిక సమస్యల విషయమై ఎక్కువ శ్రద్ధ వహించవలసిందే; కాని ప్రప్రధానములైన అఖిలభారత సమస్యల ముందు ఈ స్థానికసమస్యలు చెత్తా చెదారం వంటివి. స్వల్పమగు స్థానికాభిమానానికీ, అనల్పమగు దేశాభిమానానికీ సంఘర్షణ ఏర్పడినట్లయితే, జాతీయలక్ష్యంకోసం స్థానిక ప్రయోజనాన్ని త్యాగం చేయక తప్పదు."

భారతసంస్థానాధిపతుల హక్కులను గురించి పోరాడే వారిలో అగ్రగణ్యులని పేరుమోసిన సర్ సి. పి. రామస్వామి అయ్యరుగారిట్టి ఉదారాశయాలను వెల్లడించటం బ్రిటిషు రాజకీయవేత్తలకే గాక, మనదేశంలోని మరి కొందరు పెద్దలకు కూడా కంటకంగా తోచవచ్చు. భారతవర్షం యావత్తూ ఒకే రాజ్యంగా వుండవలెననీ, భారత ఏకజాతీయతను భంగపరచరాదనీ, బలమైన కేంద్ర ప్రభుత్వం అవసరమనీ సర్ సి. పి. గారు ప్రకటించిన అభిప్రాయాలు, ముఖ్యంగా ముస్లింలీగువారికీ, పాకిస్థానం విషయంలో వారికంటె ఎక్కువ పట్టుదల చూపుతున్న శ్రీమాన్ సి. రాజగోపాలాచారి ప్రభృతులకు రుచించకపోవటంలో ఆశ్చర్యం లేదు.

ఏకజాతి యావశ్యకతను నిరూపించేందుకు సర్ రామస్వామి అయ్యరుగారు తమ ఉపన్యాసంలో అనేక నిదర్శనాలను చూపెట్టారు. యుద్ధానంతరం ఇండియా తనహక్కులను పొందదలచిన, భారతదేశం యావత్తూ ఏకప్రభుత్వం కిందవుండి, భారతజాతి ఐక్యకంఠంతో మాట్లాడటం అవసరమని వేరే చెప్పవలసిన పనిలేదు. ప్రత్యేక సాంఘికవాదులనూ, తక్కిన సంస్థానాధీశులనూ ఈ సత్యాన్ని త్వరలో గుర్తిస్తారని నమ్ముతున్నాము.

అధిక ప్రసంగం

డాక్టరు అంబేద్కరుగారు రాజప్రతినిధి కార్యనిర్వాహక సభ్యులైనారు. వారి జీవితపరమావధి సిద్ధించింది. వారి జన్మ కృతార్థమైంది. ఇక భారత నాయకులను ఎందరిని దూషించినా పరవాలేదు. భారత పత్రికలను ఎంత తూలనాడినా ఇబ్బంది లేదు. రానాడే వాగ్దికోత్సవ సభలో ప్రసంగిస్తూ అంబేద్కరుగారు పని బెట్టుకొని గాంధి, జిన్నాలను కసితీర తిట్టారు. భారత నాయకులలో తక్కిన వారు వీరి దృష్టికి ఆగలేదు కాబోలు, గాంధి జిన్నాలను నిందించడంతోనే సంతృప్తి వహించారు. నిరుద్యోగులై వుండగా అంబేద్కరుగారి కింత కంటె ఘనమైన పని లేదే మో అనుకుండే వారం. ఉన్నత ప్రభుత్వోద్యోగంలో వుండి కూడా వీరి అభ్యాసాన్ని వదలుకోలేక పోయినందుకు విచారిస్తున్నాం.

సాంఘికవ్యవస్థలో గల లోపాలే రాజకీయాధికారం రాకుండా పోవటానికి కారణమని డా. అంబేద్కరుగారన్నారు. ఇతరుల మాటెందుకు? లోపభూయిష్టమైన సాంఘిక వ్యవస్థను చక్కదిద్దటానికి తాము చేసిన ఘనకార్యమేమి? కార్యనిర్వాహక సభ్యత్వాన్ని అంది పుచ్చుకోటమేనా? ఆమాత్రమైనా రాజకీయాధికారం లేనిది సాంఘికాభివృద్ధి సాధ్యంకాదనే నమ్మకంతో లేకావచ్చు తామీ పదవిని అలంకరించింది. అలాంటప్పుడు కాంగ్రెసువారుగానీ, తదితర రాజకీయ పక్షాలుగాని ముందు సంపూర్ణ రాజకీయాధికారంకోసం ప్రయత్నించటంలో దోషమేముంది?

ఇకభారతపత్రికలనుగురించి డా॥ అంబేద్కరుగారు చేసిన అధిక ప్రసంగాన్ని పత్రికలు మన్నించదగిన స్థితిలో వున్నవని మా అభిప్రాయం.

వరోనెజ్ రంగంలో రష్యనుల విజయాలు

కామెన్స్కా, వాల్యూకీల పతనం

సోవియటు సేనలు మానిచ్‌నదిని దాటినవి

మాస్కో, జనవరి 19:—

వరోనెజు రంగం ఉత్తరభాగమున వాల్యూకీయు వరోనెజురంగం దక్షిణ భాగమున కామెన్స్కును తమవశమైనట్లు రష్యనులు ప్రకటనచేసిరి.

వరోనెజు రంగం

బెలయాకాలిత్వాయను మరి రెండుపట్టణములుకూడ తమవశమైనట్లు రష్యను ప్రకటనలో కలదు.

వరోనెజు - రాస్టావు రైలుమార్గము

వరోనెజు - రాస్టావు రైలుమార్గమున కామెన్స్కనుండి రొసోష్‌వరకు గల శత్రుసేనలను చుట్టుముట్టుట పూర్తియైనది. వాటి నాశనముకొరకు యుద్ధము జరుగుచున్నది.

శత్రు నష్టం

వరోనెజురంగంలో ఇటీవల రష్యను విజృంభణము మొదలైనది మొదలు ఇంతవరకు పట్టుపడిన శత్రుసైనికుల సంఖ్య 50 వేలు. 170 టాంకులు 1700 ఫిరంగులు 2800 మరఫిరంగులు 100 లక్షల మందుగుండ్లు వరుసలు శత్రువు వదలిపెట్టిపోయెను.

వాల్యూకీ పతనము

వరోనెజురంగ ఉత్తరభాగములో అలెక్సాయెవ్కానుండి 50 మైళ్లదూరమువచ్చిన రష్యనుసేన వాల్యూకీని పట్టుకొనెను.

వరోనెజు సమీపమున గల జర్మనుసేన దుస్థితి

ఇచ్చట అలెక్సాయెవ్కా ప్రదేశమున ఉద్ధతిచూపు రష్యనుసేన వరోనెజు పట్టణమునకు సమీపమున దక్షిణమున గల శత్రుసేనలను చుట్టివేయగలదు.

ఈ శత్రుసేనలకు సప్లయిలు కుర్స్క్ - వరోనెజు రైలుమార్గముమీదుగా వచ్చుచున్నవి. ఈ రైలుమార్గమునకు దక్షిణమున 30 మైళ్ల దూరములో రష్యనుసేన కలదు. ఈ సేన ఈమార్గమును ఛేదించి జర్మనుసప్లయిలను అడ్డుపెట్టగలదు. పైగా ఉత్తరమున నున్న రష్యనుసేనతో కలసికొనగలదు. అట్లు చేసినచో వరోనెజు సమీపమున శత్రుసేన యొక్క స్థితి మరింత ఘోరమగును. ఈ సేనయు స్టాలిన్గ్రాడురంగములోని సేనవలె బంధములోచిక్కి క్రమముగా నశించిపోవును.

జర్మనీ మిత్రసేనల లొంగుబాటు

జర్మనుల బలవంతముమీద రష్యనులతో యుద్ధముచేసిన, జర్మనీ మిత్రదేశముల సేనలు, జర్మనులు వెనుకకు తగ్గుచున్న ఈ సమయమున రష్యనులకు లొంగిపోవుచున్నవి. రష్యను ఫిరంగిగుండ్లకు తమ మిత్రదేశముల సేనలను బలియిచ్చుచు జర్మనులు నుందుకు రాగలిగిరి. ఇప్పుడా మిత్రసేనలు తండములుతండములుగా రష్యనులకు లొంగిపోవుచుండుటవల్ల, పారిపోవుచున్న జర్మనులకు అత్యంతశోచనీయమగు పరిస్థితి ఏర్పడుచున్నది.

వరోనెజుకు సమీపమున దక్షిణమున ఓస్ట్రోగార్స్క్ రష్యనుల ముట్టడిలో నున్నది. ఉరజావా రైల్వేజంక్షను వారి స్వాధీనమునకు వచ్చెను.

వాల్యూకీ ప్రాముఖ్యము

వరోనెజు రాస్టావు రైలుమార్గమువిూద నున్న రొసోషుకు వాల్యూకీ పడమర రొసోష్ ఖార్కోవుల మధ్యనున్నది. దీనిని ఆక్రమించినచో యూక్రేనులో గొప్ప శత్రుకేంద్రమగు ఖార్కోవుకు పోవుటకు మార్గ మేర్పడును.

వరోనెజురంగ దక్షిణభాగము

వరోనెజురంగ ఉత్తరభాగమున, ఈ విధంగా వరోనెజునుంచి పడమరగాపోవు కుర్స్క్ రైలుమార్గస్వాధీనమునకు రష్యను ప్రయత్నమును, వాల్యూకీ ఆక్రమణమును, రొసోష్ స్వాధీనమును ముఖ్య విశేషములైయుండగా వరోనెజురంగదక్షిణమున కామెన్స్కపట్టణము రష్యనులకు లొంగిపోవుట, చెప్పకొనదగినసంగతి.

రాస్టావు రంగము

వరోనెజు రంగ దక్షిణభాగములోని కామెన్స్క రాస్టావుకు 75 మైళ్ల దూరము మాత్రమే. ఉత్తరమున నున్నది. వరోనెజు-రాస్టావు రైలుమార్గము డాటెట్టునదిని యిచ్చట దాటుచున్నది.

రాస్టావుకు ఆగ్నేయమున ఇంకను తక్కువ దూరములోనే రష్యను సేన కలదు.

కనుక రాస్టావులోని శత్రుసేనకు రష్యనులవల్ల ఉపద్రవము వాటికి హెచ్చుచున్నదని చెప్పవచ్చును.

కాకసస్‌రంగం

కాకసస్ పడమటిభాగములో రష్యను సేన క్రొత్తదాడులు ప్రారంభించినట్లు జర్మను ప్రకటనలోకలదు. స్పిట్జెవొస్కా స్పిట్సేవ్కాకుగుటీ, కియాకోవ్ప్ట సావాయిలు శత్రురహితము లొనరింపబడిన వని రష్యనులు నెల్లడించిరి.

అర్మవీరువంకకు రష్యనుసేనలు

అర్మవీరుకు సమీపమునన్న వారాషిలావ్వుకు ఇంకను 30 మైళ్లదూరమున ఒక రష్యనుసేనకలదు.

దివ్నో స్వాధీనం

వారాషిలావ్వుకనుండి దివ్నోవరకు రైలుమార్గముకలదు. మానిచ్‌నదినిదాటి రష్యనులు దివ్నోనుండి శత్రువును తరుమగొట్టిరి. తరువాత పెట్రోవ్స్కా పట్టుపడెను. అచ్చటికి వారాషిలావ్వుకు 40 మైళ్ల దక్షిణము.

అర్మవీరు సమీపమునన్న మెయికోపు పెట్రోలు గనులకు వందమైళ్లదూరమున ఉత్తరమునగల చెర్కెస్కపట్టణము రష్యనులకు లోబడినది.

లెనిన్గ్రాడురంగం

ఫిన్లాండుకు భయముకొలుపుపరిస్థితి

లెనిన్ గ్రాడువద్ద రష్యనులకు చేకూరిన విజయమునకు ముఖ్యకారణము భీషణమైన వారి ఫిరంగులు. ఇచ్చటికి ఫిన్లాండు సమీపము. జర్మనీపక్షమున పోరుచున్న ఫిన్లాండు కొంతకాలముండి రష్యాతో ప్రత్యేక సంధిచేసికొనజూచుచున్నది. ఇప్పుడు ఈ రష్యను విజయఫలితంగా అట్టి సంకల్పము మరింత బలపడును.

2½ లక్షల సేనల కపాయం

లెనిన్ గ్రాడు చుట్టుగల 2½ లక్షల సేన కపాయ మేర్పడినది. లెనిన్ గ్రాడునుండి బయలుదేరిన రష్యను సేనయు వాల్డాయు నుండి బయలుదేరిన రష్యను సేనయు కలసికొనెను. లెనిన్ గ్రాడు నగరమునకు చుట్టునున్న జర్మను సైనిక వలయమును రష్యనులు ఛేదించుటచేత నగరమునకు బయటినుండి ఆహారపదార్థములు ఇతర సప్లయిలు రాగలుగుచున్నవి.

ఇతరరంగములు

స్టాలిన్ గ్రాడు రంగంలో డాన్ వాల్గాల మధ్య చిక్కిన శత్రుసేనలు నాశనమగుచున్నవి. ఈసేనలకు సేనానియగు పౌలస్ గారు విమానముమీద పారిపోయియుందురు.

స్మాలెన్స్కరంగంలో వెలికీల్యూకీ నెచెలులమధ్య యుద్ధము జరుగుచున్నది.

జర్మను అధికారులసమర్థన

జర్మనీ వేసవిలో జయించిన ప్రదేశములో ఇప్పుడు చలికాలములో కోల్పోవుచున్న ప్రదేశము అత్యల్పభాగమని జర్మను అధికారులు ప్రచారముచేయుచున్నారు.

ఇంకా సంకెళ్లతో నున్నారు

లండను, జనవరి 19:—

ఇంగ్లాండులో గల జర్మను ఖైదీలకు సంకెళ్లను డిశంబరు 12 వ తేదీని తొలగించినను జర్మనీలో గల బ్రిటిషు ఖైదీలకు జర్మనులు యింకా సంకెళ్లను తీసివేయలేదని కామన్స్ సభలో యీవాళ అనేక ప్రశ్నలకు బదులుగా యుద్ధ కార్యదర్శి జేమ్స్ గ్రిగ్గారు చెప్పిరి. సాధ్యమైనంత త్వరలో ఈ విషయమై తానొక ప్రకటనచేయనట్లు అతడు చెప్పెను. విదేశాంగ మంత్రి ఈడెనుగారు కూడా ఒక ప్రకటనచేయ వాగ్దానం చేసిరి.

ఫ్రాన్సులో కొత్తరక్షణశిబిరాలు

లిస్బన్, జనవరి 19:—

ఫ్రాన్సులో మ్యూసె, మోసెల్ నదుల తీరములందు జర్మనులు కొత్త రక్షణ శిబిరాలు నిర్మిస్తున్నారని యీవాళ యిక్కడ వార్త తెలిసెను. భైన్నరు కనుమకు ఉత్తరమున జర్మనులు రక్షణ ఏర్పాట్లుచేసినట్లు యిటీవల అందినవార్తనుబట్టి యోచిస్తే జర్మనులు యూరోపులో కొంతభాగము తమ చేతినుండి పోవునేమో యను సంశయముతో యీరీతిని జర్మనీకిద్దరగా రక్షణలను ఏర్పాటుచేసుకొంటున్నారని ఊహించుటకు అవకాశమున్నది.

ట్యూనిసియాలో ఆక్సిసు సేనల విజృంభణ

లిబియాలో శత్రు పలాయనము

ట్రిపోలీకి 30 మైళ్ల దూరమున మిత్రసేన

లండను, జనవరి 19:—

ట్యూనీసియాలో బౌఅరాడావద్ద శత్రుసేన సంరంభము చూపెను. బౌఅరాడామీదకు ఉత్తరమునుండి వచ్చిన జర్మను సేన మొదట బ్రిటిషువారిని కొంచెము వెనుకకు నెట్టెను. బ్రిటిషువారు తిరుగుదాడిగావించి ఆస్థలమును తిరిగి పట్టుకొనిరి. ఆదేసమయమున బౌఅరాడాకు తూర్పువైపునుండి వత్తిడి ఏర్పడగా బ్రిటిషు ఫిరంగులు జర్మను టాంకులను కొన్నిటిని ధ్వంసముచేసి యీ దాడినికూడ మరలించిరి.

ట్రిపోలిటానియాలో బ్రిటిషు సైనికధాటికి ఆగలేక ట్యూనిసియావంకకు పారిపోయి వచ్చుచున్న రామెలుగారి జర్మను సేనలపై ట్యూనీసియాలోని మిత్రమండలి సేనకూడ దెబ్బకొట్టుసేమో అను భయముతో అట్లు జరుగకుండ నివారించు నుద్దేశ్యముతో ట్యూనీసియాలోని మిత్రమండలి సేనలకు పనికల్పించుటకై అచ్చటి జర్మను సేనలు ఇప్పుడు విజృంభించుచున్నవి.

లిబియాలో పురోగమనం

లిబియా పడమటి భాగమగు ట్రిపోలిటానియాలో ట్రిపోలికి 30 మైళ్ళ దూరము వరకు తమసేన ముందుకు పోయినట్లు మిత్రమండలివారి ప్రకటనలో కలదు.

ఇంకను దక్షిణమున పాంటు డూఫాస్ వద్ద బ్రిటిషు ఫ్రెంచిసేనలు కలియకుండ నిరోధించుటకుగాను శత్రువు దాడులు ప్రారంభించెను.

బ్రిటిషుసేన మిసురాటా పట్టణము మీదుగానే ట్రిపోలీ పోయినట్లు ఆ ప్రకటన వెల్లడించుచున్నది.

బెనీయు లాడ్ వద్ద టాంకు యుద్ధములో జర్మను టాంకులకు నష్టము కలిగెను.

దక్షిణమున సహారానుండి ట్రిపోలిటానియాలోనికి చొచ్చుకొని పోవు మిత్రసేనకు ఎక్కువ నిరోధము కలుగుటలేదు.

విమానదాడులు

ట్రిపోలీలో చాలాభాగము మిత్రమండలి విమానదాడులవల్ల నాశనమైనట్లు ఇటాలియను ప్రకటనవల్ల తేటపడుచున్నది.

కాస్టెల్ బెనిటోలోను ట్రిపోలీలోను బాంబులవల్ల పెద్ద మంటలు బయలుదేరెను

మార్షెలు పెరూటను

ఆల్జీయర్సు గవర్నరుగ నియమింపబడిరి

జిరో డిగాల్ ఎడబాటుకు కారణముకావచ్చు

లండను, జనవరి 19:—

మార్షెలు పేరూటనుగారు ఆల్జీరియాకు క్రొత్త గవర్నరుజనరలుగా నియమింపబడిరని మొరాకోరేడియో ప్రకటించెను.

వీరు పెటేనుమంత్రివర్గంలో ఫ్రాన్సులో 1940 సం॥ సెప్టెంబరులో స్వదేశాంగమంత్రిగా ఉండిరి. 1941 సం॥ ఫిబ్రవరిలో దక్షిణ అమెరికాలోని ఆర్జంటైను దేశానికి ఫ్రాన్సు తరపున రాయబారిగా పంపబడిరి. కారణమేమనగా పెటేను మంత్రివర్గంనుండి అతనిని తొలగించవలెనని జర్మనుఅధికారి ప్రేరిత ప్యారిసు పత్రికలు అప్పుడు ఆందోళనచేసెను. యుద్ధాత్పూర్వం టునీసియాలో ఫ్రెంచి రాయబారిగా పనిచేసెను. ఒకప్పుడు రుమేనియాలో ఫ్రెంచి రాయబారిగా నుండెను. స్వతంత్ర ఫ్రెంచిసైనికఅధికారులు పేరూటనుగారికి ఇంత పెద్ద పదవిని జనరలు జిరాగారికిందయిచ్చకూడదని ఆక్షేపించియుండిరి.

జనరలు జిరాగారితో పేరూటనుగారు మాట్లాడిరి.

జిరాగారి వద్ద విదేశాంగకార్యదర్శిగానున్న జాక్సన్‌టార్ డిసెయింటు హార్డూయిగారు ప్రత్యేకాధికారమంత్రిగా నియమింపబడిరి.

మార్షెలు పేరూటనుగారిని ఆల్జీరియాకు గవర్నరు జనరలుగా నియమించుటవల్ల జనరలు గిరాకున్నూ, జనరలు డేగాలికిన్నీ గల విభేదములు అధికమగునని తోచుచున్నది.

జర్మనికి 40 వేల డెనిష్ కార్మికులు

స్టాక్‌హోం, జనవరి 20:—

జర్మను పరిశ్రమలలో పనిచేయుటకు 40 వేల డేనిషు కార్మికులను పంపవలసినదని హిట్లరు కోరినట్లు నేడు తెలియవచ్చినది ప్రధాని స్కాలినియసుగారు ఈ ఉత్తరువుకు యింకను లొంగలేదు.

ప్రాణాపాయం తొలగిపోయింది

నాగపూరు, జనవరి 19:—

"ఆచార్య భగ్వాన్‌లెగారికిపుడు ప్రాణాపాయము తొలగినది. యితరుల సహాయము లేకుండా వారిప్పుడు లేచి కూర్చుండగలుగుచున్నారు." అని డాక్టరు త్రివేది డాక్టరు వరదపాండేగార్లు ప్రకటించిరి.

(యు. ప్రె.)

అట్లాంటికు ఛార్టరు

పసిఫికు కాన్ఫరెన్సులో ప్రస్తావన

సర్ జఫరుల్లా ఖానుగారి ప్రకటన

(మా ప్రత్యేక విలేఖరి)

లండను, జనవరి 19:—

అమెరికాసంయుక్తరాష్ట్రములలో జరిగిన పసిఫికు రిలేషన్సుకాన్ఫరెన్సులో భారత ప్రభుత్వప్రతినిధిగాపాల్గొనిన సర్ జాఫరుల్లా ఖానుగారు అమెరికానుండి బిటనుకువచ్చిరి. వారితో సంప్రదింపు యిటులు చెప్పిరి "యుద్ధము ముగిసిన పిమ్మట అట్లాంటికు ఛార్టరు ప్రపంచములో అన్ని దేశముల ప్రజలకునుకూడ వర్తించును. ఒకజాతివారు లేక ఒకదేశమువారు మరికజాతివారిమీద లేక ఒకదేశమువారిమీదఅధికారము చేయుట కెంతమాత్రమును అవకాశమియ్యబడదు" అని పసిఫికుకాన్ఫరెన్సులో సభ్యులందరును యేకగ్రీవముగా తెలిపిరి. ఈ సభలో సాంఘికములు, రాజకీయములు, ఆర్థికములు, వైజ్ఞానికములు మొదలైన అన్ని సమస్యలను గురించియును సభ్యులందరును సాకల్యముగా చర్చించిరి. భారతదేశ భావి రాజకీయ స్థితిని గురించి సభ్యులందరు అత్యధికమైన శ్రద్ధను కనబరిచిరి. భారత ప్రతినిధులీసభలో యిండియానుగురించి చర్చ జరుగుటకు అధికముగా తోడ్పడిరి.

ఆహారపదార్థముల సమస్య

ఇండియాలో యిపుడు ఆహారపదార్థముల సప్లయి విషయములో విషమస్థితి కలిగినదని వినుటకు నేను మిక్కిలి విచారించుచున్నాను. దీనిని తొలగించుటకు నిర్ధారణగా నేనెట్టి సూచనలను చేయజాలను."

లండనులో ప్రయత్నాలు

ఇండియాలో కలిగిన ఆహారపదార్థముల సమస్యను పరిష్కరించుటకు బ్రిటైనంతట్టినుండి సహాయము చేయుటకు లండనులో నిపుడు ప్రయత్నములు జరుగుచున్నవి. లండనులో పతి కలవారికిని పార్లమెంటు సభలవారికిని స్థితిని స్పష్టముగా తెలుపుటకు లండనులో స్వరాజ్యభవనమువా రొక మెమోరాండమును సిద్ధపరుస్తున్నారు. లండనులోని యిండియా లీగువారు ఎస్. ఎం. జోషీగారికి ధనమును పంపుచున్నారు. ఇండియాలోని ఆహార సమస్యనుగురించి పార్లమెంటు సభ్యులలో కొందరు పార్లమెంటుసభలలో త్వరలోనే కొన్ని ప్రశ్నల నడిగెదరు.

రెండువిమానాల నష్టం

కలకత్తా, జనవరి 20:—

నిన్నరాత్రి కలకత్తాపై జరిగిన దాడిలో రెండు శత్రువిమానాలు నష్టమైనట్లు కేంద్ర కార్యాలయమువారు తెలుపుచున్నారు.

జర్మనీపై రష్యా దాడితీయునా?

స్టాక్‌హోం, జనవరి 20:—

రష్యావారు జర్మనీదేశములోనికి చొచ్చుకొనివచ్చు నవకాశము కలదని మొదటిసారి నేడు జర్మను సైన్యప్రతినిధి అంగీకరించినట్లు స్వీన్స్కడాగ్ బ్లాడిట్ పత్రిక విలేఖరి వ్రాయుచున్నాడు. మన సైనికశ్రేణులను నిజముగా రష్యావారు చేదింపగలుగుచో క్రొత్తగా నేర్పడు రష్యారంగమునకును జర్మనీకిని మధ్య చాలదేశముండును అని సైనికాధికారి చెప్పెను. ప్రస్తుత జర్మను శ్రేణికి చాల వెనుకనే రష్యావారి విజృంభణము నాపవలసి యుండునని యిందువల్ల అర్థమగుచున్నది. గెస్టపోవారు ప్రజాభిప్రాయము కనుకొనగా, రష్యావారు జర్మనీ మీదికే వచ్చుచున్నారని ప్రజలభిప్రాయపడినట్లు తెలియవచ్చినది.

రూ. 60,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయనగ మా "అమెరికన్ న్యూగోల్డు" న కెట్టి ఉపోద్ఘాతము అక్కరలేదు. అది ఇండియాలో అంతటను పేర్వడినది. ఎన్నటికి మాయమవుటయందు కెమికల్ బంగారము యిదొక్కటే. దానినుండి నాజూకైన ఆభరణములు చేయవీలగును. అది ప్రజలచేతను, పత్రికలచేతను యేకగ్రీవముగ పొగడ్తల బడినది. మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకా వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒక జత ఫాన్సీగాజులు, ఒక జత కెవిపోగులు, 2 చేతిఉంగరములు గల ఒక కాంపిలు సెట్టును, యీ తగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—పోస్టల్ క్యాటలాగు ఉచితముగా పంపబడును. 2 (2 58)

NEW GOLD SUPPLY COMPANY.,

(A. Pt. M.) P. B. No. 232, LAHORE.



శ్రద్ధగా గమనింపుడు!

మీరు కొనేటాంకో సువాసన (కొబ్బరి) తలనూనె, పాంపూ కత్తిరీని సరకని గరూపించుటకు ప్రతి సీసా మూతిమీద అనగా బిరడాక్రింద సీలువేయుచున్నాము. కొనేటప్పుడు సీలు భద్రముగా వున్నదని నిశ్చయించుకొని మరీ కొనండి.

బిరడాక్రిందనున్న ఈ సీలు నారింజ, బంగారవర్ణములు కలిగి "A Tata Product" అనే పదములతో కూడియుండును. ఇమిటేషన్ చూసి మోసపోకుండుటకు ఇది మీకు గట్టి కవచము.

A TATA PRODUCT

తాతా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, తాతాపురం — బొంబాయి.

విన్నపము

ప్రస్తుత యుద్ధపరిస్థితులవలన టిన్నులు, కార్కులు, మందులసీసాలు, మందులు చిక్కకపోవుటచే, మా ముఖ్యమైన మందులకు రత్నపురుషలేహ్యము, గనోక్వెల్ కూడా సరఫరాచేయుట ఆపివేయవలసివచ్చెను. అయినను, మీకు చిరకాలమునుండి నమ్మకమైన సేవ చేయుచున్న మందులను మరువకుండుటకొరకు యనికోరుచున్నాము. ప్రస్తుతము, తగ్గించి స్టాకు సప్లయిచేయబడుచున్నది. యుద్ధానంతరము తిరిగి యథాప్రకారము కావలసినదంతయు, సరఫరా చేయగలమని విశ్వసించుచున్నాము.

ఈశ్వర ఫార్మసీ, పి. బి. 127, మద్రాసు.

ఎలక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, స్విచ్చులు, వైండింగ్ వైర్లు, ఇన్సులేటింగు సామాన్లు, కేబిల్సు, వెల్డింగు ఎలక్ట్రోడ్సు వాటిపరికరాలు వగైరా.

మెషినరీ, యినుపసామాను, వ్యయసాయ, పారిశ్రామిక పనిముట్లు, గైరిక్ డింగ్ పిల్స, ఆకురాళ్లు, బ్లేడులు, లోహం కరిగించు మూసలు వగైరా.

కార్బొరసిడమ్ కమ్మీ, సీక్ రాళ్లు, తదితర కార్బొరసిడం స్పెషలిస్టులు, డెమింగ్ వ్యవసాయపు పంపులు, యిళ్ళపనుల కుపయోగపడు నీటిసిస్టంలు. డెల్కో చిన్న మోటార్లు, నీటిసిస్టంలు.

వివరములకు:

ఈసన్ ఇంజనీరింగ్ కంపెనీ,

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లు అండ్ కంట్రాక్టర్లు.

13, బ్రాడ్వే, మద్రాసు.

ఫోన్ : 8040. పోస్టు బాక్సు నెం. 95. Telegrams : "EASUN."

బ్రాంచి: వెస్టు టవర్ వీధి, మధుర.

ఆకివీడు రాణా అల్లరి కేసు

నలుగురు ముద్దాయిల విడుదల

పుల్లంపేట పోలీసుస్టేషనులో దొంగతనం

[మా విలేఖరులవద్దనుండి]

ఇటలకు సుమారు పదిమైళ్ల దూరములో యున్న ఆకివీడుగ్రామములో ది 17-8-42 తేది సాయంకాలము లగాయతు ఒక గుంపు అల్లరులు జరిగించినారని, ఆ అల్లరులు అఖిల భారత కాంగ్రెసు సంఘమువారి తీర్మానం ప్రకారం ప్రభుత్వమును స్తంభింపజేయవలెనను ఉద్దేశ్యముతో జరిగినట్లు (1) సన్నిధి చినపుల్లయ్య, (2) బర్మా సత్యం, (3) కొట్టు రామన్న, (4) కట్టా వెంకన్న, (5) వాసపల్లి భీమడు, (6) మోటుపల్లి నారాయణమూర్తి, (7) అడపాకాఘవులు, (8) జొంగా మాకడు, (9) బర్మా కేశవరావు, (10) వాకాడి పైడెయ్య, (11) మంగు రామదాసు, (12) తోట ధర్మయ్య గార్లపైన ఇం. పీ. కో. 147,448,435,426 149 సెక్షనులక్రిందనూ, ఢిఫెన్సు చట్టం 35-4, 121 రూలుక్రిందనూ, ఆర్డినెన్సు 4-7, సెక్షనుల క్రిందనూ దాఖలుచేసిన కేసు, స్పెషల్ మేజస్ట్రేటుగారైన శ్రీ ఐ. వి. శేషగిరిరావునాయుడుగారు, వీర్యాదితరపు సాక్ష్యము విచారణచేసి (1) బర్మాసత్యం (2) కట్టా వెంకన్న (3) వాకాడి పైడెయ్య (4) తోట ధర్మన్న గార్లపైన కేసు దేనీ లేదని వారిని విడుదలచేసి మిగిలిన ఎనిమిది మందిపైనా పై సెక్షనులక్రింద నేరము మోపుచేసి, ముందు విచారణ నిమిత్తం ఈ నెల 21 తేదీకి వాయిదా వేసినారు.

పుల్లంపేట పోలీసుస్టేషనులో దొంగతనము

కడప, జనవరి 19:—

గత శుక్రవారమురాత్రి కొందరు చోరులు రాజంపేట తాలూకా పుల్లంపేటలో యుండు పోలీసుస్టేషన్ రూము గదితలుపులు పగులగొట్టి లోగము తెరచి, ఒక రివాల్వరు, కొన్ని తోటాలు, మరికొన్ని ఇతర సామానులు అపహరించుకొని పోయినటుల ఇప్పుడే చేరిన వార్తవల్ల తెలియుచున్నది. కడప పోలీసు డిప్యూటీ సూపర్ ఇన్టెండెంటు గారు విచారణకై పుల్లంపేటకుపోయినారు.

బెజవాడలో శిక్ష

బెజవాడ, జనవరి 19:—

బెజవాడ తాలూకా కిల్లూరు కాపురస్తులు అన్నె గంగాధరంగారు నిషేధ కరపత్రములు కలిగియున్న నేరముకుగాను బెజవాడ సబుడివిజనల్ మేజస్ట్రేటుగారు ఒక సంవత్సరం కఠినశిక్ష విధించుచూ తీర్పుచెప్పిరి.

ఆరికపూడి రమేశుగారిమీద బెజవాడ పోలీసువారు తెచ్చిన కేసులో బెజవాడ టౌను సబ్ ఇన్స్పెక్టరుగారు విచారించబడిరి. మిగతా సాక్ష్యము నిమిత్తం 28-1-43 తేదికి వాయిదా వేయబడెను.

నరసారావుపేటలో అరెస్టు

నరసారావుపేట, జనవరి 18:—

స్థానిక వున్నతపాఠశాల విద్యార్థి కె. సూర్యనారాయణరెడ్డి అను యువకుడు యీ నెల మొదటివారమున స్థానిక పోస్టు ఆఫీసు తపాలపెట్టెలో మహా ద్రావకము వేసినందుకు పోలీసువారు అతనిని అరెస్టుజేసి జయిలునందుంచిరి.

కమ్యూనిస్టుల అరెస్టు

టి. కృష్ణమూర్తి, బి. వెంకటేశ్వరరావు, యన్. వెంకటేశ్వర్లు, చివుకుల శేషశాస్త్రి, కోవూరి వెంకటేశ్వర్లు అను కమ్యూనిస్టులు బహిరంగ సభ జరిపి గవర్నమెంటు కు వ్యతిరేకమైన వుపన్యాసములు యిచ్చినందుకు, గత గురువారమునాడు స్థానిక పోలీసువారు వారినిఅరెస్టుజేసి సబ్ జెయిలు నందుంచిరి.

కలకత్తాలో సోదాలు

డిల్లీలో నిషేధగ్రంథాలజప్తు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జనవరి 19:—

నేడుఉదయమున పోలీసువారు కలకత్తా నగరములో పక యింటిని సోదా చేసిరి. ఒకనిని దేశరక్షణచట్టముకింద అరెస్టుచేసిరి.

ఢిల్లీలో నిషేధగ్రంథాల జప్తు

ఢిల్లీ, జనవరి 19:—

సి. ఐ. డి. పోలీసువారు నిన్నరాత్రి ఢిల్లీలో బిల్లిమరానులో తాళముపేయబడి యున్నపక యింటిలో ప్రవేశించి సోదా చేసిరి. ఆ యింటిలో "హమారా ఆజ్కా లడాయి" అనే అక్రమ పుస్తకము ప్రతులు 1725 న్ను 17500 కాంగ్రెసు బులిటినులున్ను దొరికెను.

జర్మను జలాంతర్గాముల వలని ఉపద్రవము

మిత్రమండలివారి ప్రతిక్రియలు

ప్రభువులసభలో క్రాన్‌బోరన్ ప్రభువు వివరణ

లండను, జనవరి 19:—

నేడు ప్రభువులసభలో యుద్ధపరిస్థితులను సింహావలోకనము గావించుచు ప్రభుత్వపక్ష నాయకుడగు క్రాన్‌బోరన్ ప్రభువు యిట్లు చెప్పెను:—

మిత్రమండలి బలమభివృద్ధియగుచున్నది. అక్షరాజ్యముల బలము తగ్గుచున్నది. ఈ కారణముచేత అక్షరాజ్యములవారు ఆత్మరక్షణపరాయణులగుచున్నారు. ఐనను, జర్మనులు జలాంతర్గాముల యుద్ధముపై తమ దృష్టి కేంద్రీకరించుచున్నారు. తమకు సంపూర్ణముగా అపజయము కలుగకుండచేయుటకు యుద్ధోటోక్కటే సాధనమని జర్మనీవారు గ్రహించుచున్నారు. జర్మను జలాంతర్గాములవల్ల ఉపద్రవము ఇంకను చాలయెక్కువగానే యున్నది. ఈ ఉపద్రవము తగ్గినదని చెప్పుటకు ఈ ఒక్కసమయములో అవకాశము లేదు. ఐనను, సాధ్యమైనంతవరకు మిత్రమండలివారు ప్రతిక్రియలు కనిపెట్టుచుండుటచే, నిరుత్సాహమునకు కారణమేమియు లేదు. కొన్నివారములనుండియు మన ప్రతిక్రియలు చాలా ఫలించినవి. 1943 సం॥ రాకతో మన విశ్వాసము గూడ హెచ్చినది.

టునీషియా స్థితి

టునీషియాలో ఆలస్యము జరిగినది. కాన్నిసత్సాహమునకు కారణమణుమాత్రము లేదు. అచ్చట అక్షరాజ్యముల సేనకు ఉపద్రవ మేర్పడియున్నది. ఇటలీనుండి వచ్చు నావలలో 1/3 భాగమును మనవారు ముంచుచున్నారు.

రష్యావారికి యిదివరకు కొంత సహాయము చేసితిమి. ఇంకను చేయగలము.

ఫ్రెంచివారిలో మరల ఐక్యము కలిగించుట ముఖ్యముగా ఫ్రెంచివారి పని.

ఆట్లీ సమీక్ష

(1 వ పేజి తరువాయి)

దూరప్రాచ్యము

దూరప్రాచ్యములో యింకను ఉపద్రవములు కలవు. వీనిని తక్కువ చేయరాదు. కాని ఒక సంవత్సరము క్రిందటి స్థితికిని యిప్పటిస్థితికిని చాలభేదము కలదు. బర్మాలో ఆధిక్యత మన చేతుల లోనికి వచ్చినది.

న్యూగినీలో జనరల్ మాక్‌ఆర్థరు సేనలు ముందుకు వెళ్లిరి. రాబాలులో జపాను సేనలు ఒక్కచో జేరకుండ నశ్యములైకొనబడెను.

విమాన యుద్ధము

నవంబరు, డిసెంబరు మాసములలో బ్రిటిషు బాంబర్లు ప్రతిరోజు వెళ్లి బాంబులు వేసెను. ఎస్సెన్, లోరియంటు, బర్లిను లపై బాంబులు వేయబడెను. ఈదాడులనుముందు గూడ చేయుచుండెదము. ఏ లక్ష్యములపై బాంబులు వేసిన శత్రువు క్రుంగిపోవునో ఆ లక్ష్యములమీదనే సదా మన బలమంతటితోను విమానదాడులు గావించెదము.

మాల్టా

కొలదివారములక్రింద మాల్టాకు ఉపద్రవ మేర్పడియుండెను. కాని యిప్పుడీ ఉపద్రవము తొలగిపోయినది. మాల్టాకు యుద్ధసామగ్రి సరఫరా చేయబడెను. ఇదివరకు కంటే యెక్కువగా మాల్టాశత్రువుకు ప్రక్కలోని బల్లెమువలె నున్నది.

టునీసియా

టునీసియాలో మనతో చేరిపోరుమన్న మిత్రమండలిసైన్యములకు ఫ్రెంచి సివిల్ అధికారులు సంపూర్ణముగా తోడ్పడుచున్నారు.

సర్వశక్తుల దెబ్బ లుతీయు సంకల్పము

ఐరోపాలో తామాక్రమించిన దేశములలో జర్మనులు ఘోరకార్యములు చేయుచున్నారు. హిట్లరు యిబ్బందులెంత హెచ్చినవో యిందువల్ల తెలిసికొనవచ్చును. 1948 సం॥లో మనమిత్రులందరితోను చేరి, భూమిమీద, సముద్రముమీద, ఆకాశములో, ప్రతిచోట సర్వశక్తుల అచంచలదీక్షతో శత్రువుపై సమ్మెటపోట్లు వేయు ప్రభుత్వమువారు కృతనిశ్చయులైయున్నారు.

పార్లమెంటు సమావేశ ప్రారంభము

లండన్, జనవరి 19:—

క్రిస్టమస్ సెలవుల యనంతరము పార్లమెంటు సభ నేడు మరల సమావేశమయ్యెను. కామన్సు సభలో చాలమంది సభ్యులు హాజరైరి. కార్యక్రమ పట్టికలో యుద్ధమునకు సంబంధించిన 165 ప్రశ్నలుండెను.

వివిధోపయోగములకు

హై ఎఫిషెన్సీ సెంట్రిఫ్యూగల్ పంపులు



పి. ఎస్. జి. సెంట్రిఫ్యూగల్ పంపు

PSG

నమ్మకమునకు గుర్తు

దాదాపు 20 సంవత్సరములుగా సెంట్రిఫ్యూగల్ పంపులను చేయుటలో ప్రసిద్ధిగాంచిన పి. యస్. జి. నేడు కేవలము హై ఎఫిషెన్సీ పంపులను తయారుచేయుచును, కొత్త పనిముట్లను కనిపెట్టుచును, ఉన్నవానికి శాస్త్రీయమగు నూతన సౌకర్యముల నేర్పరచుచును సంప్రదాయసిద్ధమగు తన నాయకత్వమును నిలబెట్టుకొనుచున్నది. ప్రతి పి. యస్. జి. పంపును తయారుచేయుటలో ప్రతి అడుగునందును మిక్కిలి శ్రద్ధగా పరీక్షింపబడును. కాబట్టి ప్రతి పంపును ప్రశస్తముగ పనిచేయుటకు గ్యారంటీ ఇవ్వబడును.

ప్రతి ఉపయోగమునకును ఒక పి. యస్. జి. పంపు కలదు.

పి. ఎస్. జి. అండు సన్సు ఛారిటీ ఇండస్ట్రియల్ ఇన్‌స్టిట్యూటు,

పీలమేడు, కోయంబత్తూరు, దక్షిణ ఇండియా.

గవర్నరు యుద్ధనిధి

వినోదం, విశ్రాంతి లేకుండ ఎప్పుడు పనిచేస్తుంటే సైనికుల బుద్ధి మందగిస్తుంది!

గవర్నరుగారి "సైనిక సౌకర్యనిధి"కి

చందా నొసంగి

సైనికుల విరామకాలమును వినోదకరంగా చేయండి.

నరసూస్ టోనిక్

ధరలలో శ్రేష్ఠతలో అసమానము

రుచిలోగాని ధరల అనుకూలతలోగాని యితరములు - మిమ్ము తృప్తిపరచలేవు

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుము

నరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

హెడ్డాఫీస్, సేలం. MR2.13.19

పునర్జన్మ

స్త్రీ జీవితంలో ప్రసవము మహాత్మమైనదా ఆస్థితిలో గనరి, తల్లి మరణించునా ప్రసవమునందు అది పునర్జన్మ మెత్తినదనే అంటారు.

కాని గర్భశోకము మొదలుగల మన్నలేలకను లోనగు కాకుండా ఆరోగ్యంగా నిండుఆరోగ్యంతో వుండే వాడికి మొదలుగల భయము వుండదు.

స్త్రీలకుశాలమిద ఆ నిండుఆరోగ్యాన్ని "అరుణ" మెల్లుపేల చేకూరుస్తుంది; పథ్యంకానాని అవసరమైన ఆ ఆరోగ్యోత్పాతాలను ప్రసాదించి సుఖప్రసవానికి ముఖ్యమైన ఆ బలాన్ని దాన్యాన్ని కలుగజేస్తుంది. స్త్రీజన్మ ధన్యమగును.

[అరుణ అన్నిచోట్లను లభించుచుంది]

పండిత డి గోపాలాచార్యులవారి

అరుణ

ఆయుర్వేదాశ్రమము మద్రాసు

మహాసూర్యావర్తి

పైత్యరోగాలకు మంచిది

తు॥ 1-కి రు. 5.

అర్వరసాయనశాల, ముక్త్యాల.

Rs. 5000 REWARD

దిగంబర మునిపుంగవునిచే కనిపెట్టబడినది. రసవిసారులు చేర్పక కస్తూరి, బంగారు, పిండాలయ పర్వాల వనమూలికలతో ముపతితనము లోకములో లేకుండ చేయుటకు, వీర్యపటుత్వము లేనివారికి వీర్యశక్తి కలిగించుటకు, సంతాన ప్రాప్తిలేని స్త్రీలకు పుత్రభిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి.

నుదుటనేలకో దబ్బు జారునపేక్షము. గంటలో వీర్యదుర్బలత్వరతి ఉల్లాసము కలిగించును. 60 మాత్రలు రు. 5

Dr. A. S. Murthy, Chicacole.

కుష్ఠు, బొల్లి వగైరా

శీఘ్రమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. సి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టరు) గోపాలపురం, మాగ్నుగోలి జిల్లా



ఆంధ్ర ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్

బెజవాడ, వారి దివ్యౌషధము.

రక్త-దోషాంతక్

(రిజిస్టర్డు)



రక్త-దోషాంతకము రక్తమును పరిశుద్ధపర్చుటలో ప్రశస్తమైనది. కొరుకుడు రోగమునకు అద్భుతమైన మందు. మచ్చలు, పురాణగజ్జి, తామర, కురుపులు, మొదలగు చర్మవ్యాధులను మాన్పును. అది ఆకలిని పెంచి, జీర్ణశక్తిని వృద్ధిచేసి, బలవర్ధకౌషధంగా పనిచేస్తుంది. స్త్రీల కుసుమలకు దివ్యౌషధం.

సౌందర్యము వరప్రసాదమే, కాని రక్త-దోషాంతకాన్ని వాడి చర్మాన్ని అందంగా మచ్చలు లేకుండా చేసుకోవచ్చును. అది రక్తాన్ని శుభ్రపర్చి, చర్మవ్యాధులను, వ్యాధులయొక్క మూలాన్ని నాశనం చేస్తుంది.

ప్యాకెట్లు: 6 ఔన్సులు, 16 ఔన్సులు.

DECCAN AYURVEDASHRAM PHARMACY LTD. (Sec'd)

హెడ్డాఫీసు: హైదరాబాదు, డక్కన్.

ప్రొమోటర్లు: ఆయుర్వేదాశ్రమ ఫార్మసీ లిమిటెడ్., అహమ్మద్‌నగరం.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.

తులం రూ. 20.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

కేటలాగు ఉచితము.

కవిరాజు అంత్యక్రియలు

తెనాలిలో కవిరాజు గారి శవమును శ్మశానవాటికకు తీసికొనిపోవు సందర్భమున తీయబడిన ఛాయాపటం.

కీ॥ శే॥ త్రిపురనేని రామస్వామి చౌదరిగారు

అంత్యక్రియలు

తెనాలి, జనవరి 17:— కవిరాజుగారి మృతకళేబరము నేడు వుదయము పుష్పమాలలచే అలంకరింపబడి తెనాలి పురవీధులందు నిశ్శబ్దముగా తీసికొనిపోబడెను. శవముపెంట తెనాలి పురప్రముఖులు వందలకొలది విచారవదనములతో నడచుచుండిరి. శవముపై పుష్పములు చల్లుచు శ్మశానమునకు తీసికొనిపోబడినది. అచట శ్రీ పండిత మదనమోహన విద్యాధర్ గారు వేదమంత్రములతో దైవమును ప్రార్థించిరి. శవము చితిపైనిడి వేదమంత్రములతో దహనసంస్కారము గావింపబడెను.

స్మారకసభ

నేటిసాయంకాలం 6 గంటలకు మునిసిపల్ లైబ్రరీవద్ద శ్రీ డా॥ గోవిందరాజుల వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను కీ॥ శే॥ కవిరాజు త్రిపురనేని రామస్వామిచౌదరిగారి స్మారకసభ జరిగినది. పట్టణములోని ప్రముఖులు పలువురు విచ్చేసిరి. కవిరాజు గుణగణములు వారి ఆదర్శము లనుసరించి పలువురు మాట్లాడిరి. వారి స్మారకార్థము ఒకచిహ్నమును ఏర్పాటు గావించుటకను త్వరలో నిధిని వసూలు గావించుటకు శ్రీ గోగినేని రంగనాయకులు చౌదరి, బి. ఎ. బి. ఎల్. గారి అధ్యక్షతను ఒక కమిటీని నియమించుచు ఈ క్రింది తీర్మానము గావింపబడెను.

తీర్మానము

కీ॥ శే॥ శ్రీ కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారు తెనాలి పురపాలక సంఘాధ్యక్షులుగా నేమి, సాంఘిక సేవకులుగా నేమి, వ భావిప్లవ కవిగా నేమి. ఒక్క తెనాలికేగాక సకలాంధ్ర ప్రజలకు అనన్య సామాన్యమైన సేవను చేసియున్నారు. చౌదరిగారి యెడల మనకుగల ఆదర గౌరవ భావాన్ని సార్థకంచేసికోవాలంటే వారి ఆదర్శాన్ని ఆచరణలో పెట్టవలెను. తెనాలి పౌరులు కవిరాజు త్రిపురనేని రామస్వామి చౌదరిగారి అకాలమరణమునకు విచారించుచు, వారి కుటుంబమునకు సానుభూతిని తెలియజేయుచు చౌదరిగారి ఆదర్శాలు పెంపొందించుటకై తమ అభిలాషను తెలియజేసికొనుచూ తీర్మానించుచున్నారు.

(స్వ. వి.)

ప్రశంస

గుడివాడ, జనవరి 18:— శ్రీ విద్వాన్ కోగంటి దుర్గా మల్లికార్జునరావు గారిట్లు వ్రాయుచున్నారు:—

శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరి గారు విషజ్వరముచే బీడింపబడి జనవరి 16 వ తేదీ శనివారము రాత్రి తెనాలి పురమున స్వర్గస్థులైరి.

చౌదరిగారి జన్మస్థానము గుడివాడ తాలూకాలోని యంగిబూరు గ్రామము. తెనాలిపురమునకు రెండుసార్లు వెయిర్మెనుగా నెన్నుకొనబడిరి. తెనాలిలో గృహనిర్మాణము గావించుకొని యిటనే యుండిపోయిరి.

ఆంధ్రమహాసభవారు వీరికి కవిరాజను బిరుదము నొసంగిరి. టంగుటూరులో జరిగిన కమ్మ మహాజనసభకు వీరధ్యక్షతవహించిరి. 1942వసంవత్సరం మార్చినెలలో గుడివాడ తాలూకా ప్రజలు కవిరాజు గారికి బహుమండలమైన సన్మానమును జేసిరి.

పరిశోధనచేసి చౌదరిగారు కమ్మకులచరిత్రను వ్రాయుచుండిరి. కవిరాజు గారు రచియించి ప్రకటించిన యాంధ్రగ్రంథములు (1) కురుక్షేత్రసంగ్రామము (2) శంబుకవధ (3) ఖూనీ (4) కుప్పస్వామి శతకము (5) సూతపురాణము (6) భగవద్గీత.

వీరు తిరుపతి వేంకటేశ్వరుల శిష్యులు, శతావధానులు. లలితకవితాధురంధరులు, విమర్శకాగ్రగణ్యులు, అసమాన ప్రజ్ఞాశాలులు.

కవిరాజు స్మారకసంచిక

కీ॥ శే॥ కవిరాజు త్రిపురనేని రామస్వామిచౌదరిగారి స్మారకసంచిక ప్రకటించుటకు నిశ్చయింపబడెను. గనుక కవిరాజుగారినిగూర్చి పద్యములను సంతాప వాక్యములను రచియించి ఫిబ్రవరి 5 వ తారీఖులో పలగుడివాడకు వారేపేరట బంధగణములకు గనిసోదరులకు విజ్ఞప్తి.

ఉద్యోగుల మార్పులు

మద్రాసు, జనవరి 20:— రా॥ బ॥ సి. జె. పాలుగారు, సివిలు పయనీరు ఫోర్సు స్థానములు ఆఫీసరు పింఛను గైకొనుటకు ముందు ఫిబ్రవరి 2 వ తేదీ నుండి మే 7 వరకు శలవొసంగబడిరి.

ఎం. ఎస్. శివరామనుగారు ఎక్సైజు డిప్టీ కమిషనరుగ నియమింపబడిరి.

కార్పొరేషను ఉద్యోగులకు బియ్యం సప్లై డిపోలు

కార్పొరేషనుఉద్యోగులకు ప్రత్యేకంగా చవుకబియ్యం దుకాణాలు స్థాపించుట గూర్చి విచారింప నియమింపబడిన కార్పొరేషను ఉపసంఘంవారు, బియ్యం సప్లయి యిపుడు సరిగా నున్నందున ఇట్టి దుకాణాలు అవసరంలేదని తీర్మానించిరి.

ధాన్యరి వర్తకునికి జరిమానా

ధాన్యము వర్తకుడొకడు చాకలపేటలో 20 మణుగులకంటే ఎక్కువగా ధాన్యమును దాచియుంచినందుకు మేజస్ట్రేటు ఎ. దొరైరాజ్ గారిచే 50 రూపాయల జరిమానా విధింపబడెను. ఎక్కువగానుండిన సరకును వేరేలైసెన్సు వర్తకులకు పంచిపెట్టమని పోలీసులకు మేజస్ట్రేటు ఉత్తరవు చేసెను.

పెట్రోలు ధర హెచ్చరపు

మదరాసు, జనవరి 20:— ఈనెల 16 వ తేదీ వరకును మదరాసులో పెట్రోలు ధర వకగాలనుకు 1-15-0 లు వుండెను. ఆతేదీనుండి గాలనుకు వకఅర్ధణా ధర హెచ్చుచేయబడెను. ఇప్పటి ధర రు. 1-15-6.

గంజాయికొట్టులో 38 మంది అరెస్టు

బుడ్డి సాహెబువీధిలో నొక గంజాయి కొట్టును నిన్నసాయంత్ర పోలీసులు దాడిగావించి అక్కడయుండిన 38మందిని అరెస్టు చేసిరి. కొంత గంజాయియును పొగపీల్చే సామానులను పోలీసులు వశపరచుకొనిరి.

రైల్వేచట్టముకింద 24 మందికి శిక్ష

సైదాపేట, జనవరి 19:— నేడు వుదయమున 24 మంది మనుష్యులు సైదాపేటనుండి మాంబళమునకు రైలుమార్గముమీదుగా నడచివచ్చుచుండిరి. రైల్వే చట్టముప్రకారము వీరు నేరముచేసిరని ఎగ్మూరు పోలీసువారు వీరిమీద సైదాపేట మేజస్ట్రేటుకోర్టులో కేసు చేసిరి. మేజస్ట్రేటు చెరి మూడురూపాయలు జుల్మానా వేసెను. జుర్మానాను చెల్లించనిచో చెరి మూడురోజులు విడిఛైదుచేయబడెను.

మద్రాసు కార్పొరేషను బడ్జెటు

లోటు భర్తీచేయ కమిషనరు సూచన

కలరా స్థితి గూర్చి ఆరోగ్యశాఖాధికారి ప్రకటన

మదరాసు, జనవరి 20:— మదరాసు కార్పొరేషను 1943-44 ఆదాయ వ్యయపట్టికను కమిషనరు ఒ. పుల్లారెడ్డి, ఐ. సి. యస్. గారు ఆర్థిక స్థాయి సంఘమునకు దాఖలుచేసిరి. అందులో సుమారు 12 లక్షల రూపాయలు లోటు గలదు. ఖర్చులు తగ్గించియు పరిపాలనా సమర్థతకు లోటురాకుండ నిబ్బందిని తగ్గించియు కమిషనరు సుమారు రూ 6 లక్షలు వ్యయం తగ్గించి లోటు రూ 5,91,460 వరకు తగ్గించదలచిరి. ఈ లోటు భర్తీచేయుటకు పన్నులు ఎక్కువ చేయాలి లేదా ప్రభుత్వంవద్ద ఋణం పుచ్చుకోవాలని కమిషనరు సూచించెను. చట్టప్రకారం మార్చియుంచవలసిన 1,50,000 నిలవ చేస్తే 5 లక్షల పైన లోటువచ్చును. లేకుంటే తగ్గును.

బడ్జెటు సంఖ్యలు

1943—44:— ప్రారంభం నిలువ రూ 2,04,610, రాబడి 69,13,010, ఖర్చు 75,98,220, లోటు 4,80,600.

1942-43:— ప్రారంభ నిలవ 6,62,230, రాబడి 75,35,510, ఖర్చు 79,93,130.

ఆస్తిపన్నులవసూళ్లు నూటికి 85 వంతు జరుగునను అంచనా పై యీ యేడు బాకీలతోసహా రూ 48,38,650 వసూలగును. అందులో విద్యాపన్ను రూ 3,58,050 కలిసియున్నది వృత్తిపన్ను వలన 64500, కంపెనీల పన్నువలన 1,65,170, సినీమాల పన్ను 1,20,410, ఆస్తిమార్పు పన్ను 1,25,000 వసూలగునని అంచనా వేయబడెను. కాగితం చాలవరుగన అడ్వర్టయిజుమెంటు పన్ను రాబడి రూ 30 వేలనుండి 15 వేలకు తగ్గుననుకున్నారు. పెకండిరీ స్కూళ్ల రాబడి రూ 18000. గేటుపన్ను ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం యిచ్చేది రూ 2,79,470 నుండి 1,21,140 వరకు తగ్గునని అంచనా కేసిరి. రోడ్లకొరకై ప్రభుత్వంవారు 1,580 గజ మిలిటరీవాడుకవల్ల నష్టానికి 35000 యిస్తారని ఎంచబడెను. మార్కెటులవలన రూ 60,000 నీటిసప్లయివలన రు 6,76,000 రాబడి రాగలదు.

ఖర్చు

మామూలుగా ఖర్చు రూ 74,98,220 వుండునని యీ, ధరలు పెరిగినందున నిబ్బంది అలవెన్సులకు యిది కాక ఎక్కువ ఖర్చగుననియు ఎంచబడెను. ప్రాథమిక విద్యకు ఖర్చు రూ 3,20,000 నీటి పరిశుభ్రతకు రూ 96,010 విద్యుచ్ఛక్తికి అదనపు సర్చార్జి మూలంగా ఎక్కువ కట్టుబడితో సహా రూ 1,95,000 ఖర్చు సూచింపబడెను.

లోటు పూర్తిచేసే సూచనలు

రూ 11,93,260 లోటు పూర్తి చేయుటకు కమిషనరు సూచన లివి:— వృత్తిపన్ను తగ్గినందుకు మామూలు ప్రకారము ప్రభుత్వంవారు రూ. 8 లక్షలు ఇవ్వాలి. టోలుగేటు వసూళ్లకు బదులుగా రూ 150,000 అధికంగా ప్రభుత్వంవారివ్వాలి. ఇండ్లకు కాక మీటరున్న నీటి సప్లయిగల వారందరికి నీటిపన్ను 10% వంతు అధికం చేసి రూ 60,000 రాబడి యెక్కువచేయాలి. విశోదాల (సినీమా) పన్నుకిగాను ప్రభుత్వంవారు రూ 50,000 అధికంగా యివ్వాలి. ఋణాలక్రింద ప్రభుత్వానికివ్వవలసియున్న వార్షిక కట్టుబడి ఈసంవత్సరం వసూలుచేయరాదు. ఇట్లు చేసినచో రూ 5,91,460 వరకు తగ్గును.

కార్పొరేషను సభ

నిన్న సాయంకాలం కార్పొరేషనుసభ జరిగినపుడు కమిషనరు పుల్లారెడ్డిగారిని యింకోఏడాది ఆపనిలో ప్రభుత్వంవారు ఉంచినందుకు సభ్యులభినందించిరి. ఇదివరకేకమిషనరు యీగవర్నరుమను పొందలేదనిరి. కమిషనరు పుల్లారెడ్డిగారు కృతజ్ఞతచెల్పుచు వచ్చేయేడు చాలకష్టకాలమనియు నగర శ్రేయమునకు అందరుకలిసి పనిచేయాలనియుకోరిరి.

మాంబళంలో రామనుపీధిలో డిఖానుపీధి మొనలోనున్న 8 గ్రౌండులజాగా త్యాగరాయనగరు స్త్రీల సంఘానికి 250 గ్రౌండు చొప్పున విక్రయించుట కంగీకరించబడెను.

నగరరక్షణసంఘం ఆర్థిక వ్యవహార నిర్వహణముల పూచీతోకూడా, బొంబాయిలో నున్నట్లు అధికారేతర సివిలు డిఫెన్సు కమిటీ మదరాసులో నియమించుటకు ప్రభుత్వంవారు నిరాకరించి, ఎ. ఆర్. పి. కమిటీ నియమించుట కంగీకరించిరి. దానిలో 14 గురు సభ్యులలో 7 గురు కార్పొరేషను ప్రతినిధులను ఎన్నుకోగోరిరి. ఈ సూచనను అంగీకరింప మేయరుగారు ప్రతిపాదించిరి. దీనిపై చర్చ జరుగుచుండగ సభ్యులసంఖ్య చాలక సభ ముగిసెను.

చిత్తూరు జిల్లాబోర్డు పునర్నిర్మాణం

మద్రాసు, జనవరి 20:— గత సెప్టెంబరు నెలలో రద్దుచేయబడ్డ చిత్తూరుజిల్లాబోర్డు తిరిగి నిర్మింపబడవలెననియు అందు 26 గురు సభ్యులు యుండవలెననియు మదరాసు ప్రభుత్వము ఉత్తరువు చేసెను. ముస్లిములకు 2 క్రైస్తవులకు 1 నిమ్నజాతులకు 3 స్త్రీలకు 2 స్థానములు ప్రత్యేకింపబడును.

ద్వితీయ ఆంధ్ర విజ్ఞానోత్సవాలు

ఈ ఉత్సవాలు గోఖలేహాలులో రేపటి నుండి ప్రారంభమగును.

ప్రారంభదిన కార్యక్రమము:—సాయంత్రం 6 గంటలకు టంగుటూరి సూర్యకుమారి గారి ప్రార్థనగీతములు, తోటలక్ష్మయ్యగారి స్వాగతోపన్యాసము, కొంటి రామమూర్తి ఐ. సి. ఎస్. గారి ప్రారంభోపన్యాసము. చిత్తూరు సోదరుల వీణకచ్చేరి, దేవీప్రసాద్ నారాయణగారి నృత్యము.

చిల్లరనాణ్యములు దాచినందుకు అరెస్టు

నరసారావుపేట, జనవరి 18:— స్థానిక పోలీసువారును, తాలీదారుగారి సిబ్బందియు నిన్నటిదినం బజారులో కొన్ని దుకాణములు సోదాచూడగా 5గురు వర్తకులవద్ద సుమారు రు 1100/- విలువగల చిల్లరనాణ్యములు, రూపాయలు దొరకగా వాటిని స్వాధీనపర్చుకొని సదరు వర్తకులను అరెస్టుజేసి జామీనుమీద వదలిపెట్టిరి.

(స్వ. వి.)

మదరాసులో కలరా

కార్పొరేషనుపరిధిలో ఆరోగ్యశాఖాధికారి డా॥ ఆర్. ఆదినారాయణగారు రాష్ట్రంలో కల్లరా పరిస్థితులను గూర్చి దెల్పుచు, యింకో నాల్గువారాలవరకు జిల్లాలో యీ జాడ్యం పోదేమోననిరి. యితరప్రాంతాలనుండి వచ్చుటేకాక యిక్కడకూడ కలరా యితర కారణాలవల్ల రావచ్చునని రి.

ఏప్రిలునుండి డిశంబరువరకు రాష్ట్రంలో 69784 మందికి కలరా వచ్చి 35183 మంది మరణించిరి.

చెడుపదార్థములు విక్రయించకుండ తగు జేర్పాటులు చేసితిమని కమిషనరు తెలిపెను. అడయారు, మల్లి కుప్పమునందు యెక్కువగనుండెను. అచట ఒక క్రైస్తవ ఉత్సవం విందు ఫలితంగా కలరా వచ్చి యుండునని రి. నగరదక్షిణ భాగమునందు తిరువళిక్కేణి, మైలాపూరు, అడయారు లందు రోగనివారణ బాగా జరిగింది. యింకా ఉత్తర భాగమున కొంచెం హెచ్చిందనిరి. జాడ్యం తగ్గుచున్నది. కొద్దివారాలలో పూర్తిగ నిలిచిపోవు నని కమిషనరు తెలిపెను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జనవరి 20:—		1-0 x₀.
పవరను 1-కి	(టోకు ధర)	48-6-0
పవరను 1-కి	(చిల్లర ధర)	48-8-0
పెట్లా బంగారు	(తులం)	66-1-0
గోల్డు మూసా తులము 1-కి		65 8-0
సీమవెండి తులము 100-కి	(కేడీ)	100-0-0
వెండి తులం 1-కి		1 0-6

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము. లివర్ & స్టొమాకు వ్యాధి నుండి లివరైట్సుతో కాపాడుడు.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: తణుకు వ॥ గోదావరి.

మీ వెంట్రుకలను కాపాడుటకు మార్గము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది... చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపరిచేస్తుంది... మరపురానిది... దాని అద్వితీయమైన సువాసన—పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.

వి. పి. ఖర్చులు వేరు.

రు. 0-0-9 స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును

అన్ని చోట్ల దొరకును.

సోల్ ఏజెంట్లు:

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY Ltd.

బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871.)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

గత 70 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బాంబే మ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,

మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

సేలం.

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగల వర్తకులు,

313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.